ప్రజాశక్తి
బుధవారం 22 జనవరి 2025
5
శ్రీ సత్యసాయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్. చేతన్

నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

డీజీపీ ద్వారకా తిరుమల రావు

జిల్లా మ్యాపును పరిశీలిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

నేరాల నియంత్రణలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని డీజీపీ ద్వారకాతిరుమలరావు ప్రశంసించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో డిఐజి షిమోషి , ఎస్పీ వి.రత్నతో కలిసి శాంతి భద్రతలు, నేరాల పరిస్థితిపై డీఎస్పీలు సిఐలతో సమీక్షించారు. ఈసందర్భంగా డిఐజి మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల నియంత్రణకు గట్టిగా కృషి చేయాలని ఆదేశించారు. నిబద్ధతగా పనిచేసి జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు. టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో డ్రోన్స్, సీసీ కెమెరాలు వాడుతున్నామన్నారు. క్రైమ్ డిటెక్షన్‌లో సిసి ఫుటేజ్ ఆధారాలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని, వీటి కోసం రాష్ట్రంలో ప్రైవేటుగా అనేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన గ్యాంగ్ రేప్ కేసుతో పాటు, ఓ బాలుడి హత్య కేసును 26 సంవత్సరాల తర్వాత చేదించడం అభినందనీయమన్నారు. శాంతిభద్రతలు, నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు శాఖ మంచి పురోగతి సాధించిందని అభినందించారు. అనంతరం డిఐజి, ఎస్పీ డీజీపీకి నంది విగ్రహాన్ని అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐలు మహేష్ ,వలి, సిఐలు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు పుట్టపర్తి లోని పోలీస్ గెస్ట్ హౌస్ లో అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షేమోషి, జిల్లా ఎస్పీ వి.రత్న, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్, డిఎస్పిలు విజయ్ కుమార్ , శ్రీనివాసులు వెంకటేశ్వర్లు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిజిపి ద్వారకా తిరుమలరావు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

మహా సమాధిని దర్శించుకున్న డిజిపి

సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం మూడు గంటలకు డీజీపీ ప్రశాంత్ నిలయాన్ని సందర్శించారు. శాంతిభవన్ అతిథి గృహం వద్ద డీజీపీకి అనంతపురం ఎస్పీ శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, డిఎస్పి విజయ్ కుమార్, ట్రస్టు సభ్యులు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డీజీపీకి పుష్పగుచ్ఛం బహుకరించారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను సందర్శన : రాష్ట్ర డిజిపి, ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు పుట్టపర్తి ఆర్టీసీ డిపోను సందర్శించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మధుసూదన్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎండి ద్వారకా తిరుమల రావు ఉద్యోగస్తులతో మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వవలసిన ఆర్పిఎస్ 17, బకాయిలు నెలాఖరులోపు చెల్లిస్తామని తెలిపారు. ఉద్యోగస్తులకు కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ కింద సహజ మరణానికి రూ. 5 లక్షలు, మరియు ప్రమాదంలో చనిపోతే రూ. 85 లక్షలు అదనంగా రూ. 10 లక్షలు మొత్తం ఒక కోటి ఐదు లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ చరిత్రలోనే అత్యధికంగా 20-01-2025 తేదీన 23 కోట్ల 71 వేల రూపాయలు ఆదాయం ఆర్జించామన్నారు. ఖర్చులు తగ్గించుకొని టికెట్ రెవెన్యూ, నాన్ టికెట్ రెవెన్యూ, కమర్షియల్ రెవెన్యూను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజి, ఎస్పీతో పాటు ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు : కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లా టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై ప్రణాళికలు అమలు చేయాలని ఆ శాఖ అధికారులను కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైనచోట పర్యాటక ప్రాజెక్టుల కోసం భూమిని గుర్తించి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. లేపాక్షిలో అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణాల త్వరితగతిన పూర్తి చేయాలని, ఓపెన్ ఆడిటోరియం నిర్మాణం పనులకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటు అనుమతులకు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలన్నారు. తనకల్లు మండలం కోటపల్లి గ్రామ సమీపంలో రేస్ ట్రాక్ డీమ్డ్ లగ్జరీ రిసార్ట్ ప్రాజెక్టు పనుల్లో పెండింగ్ ఉన్న వాటి ప్రస్తుత పరిస్థితిపై నివేదికలు ఇవ్వాలన్నారు. లేపాక్షి ఆలయం జటాయువు థీం పార్క్, ఫుడ్ కోర్ట్, స్టాల్స్ ఏర్పాటు కోసం దరఖాస్తులు ఆహ్వానించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టూరిజం పై అభివృద్ధికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, పురావస్తు శాఖ ఏడీ రజిత, ఎండోమెంట్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, పద్మనాభం, జ్యోతి కేశవ, హరికృష్ణ, అయ్యప్ప, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళం

ప్రజాశక్తి-హిందూపురం

పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం స్థానిక హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమవంతు సాయం చేశాయి. తమ వంతు సహకారంగా రూ.2,01,116 విరాళాన్ని మంగళవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం విరాళం అందించడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రియాజ్ లతోపాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

బాలయ్యకు విరాళాన్ని అందిస్తున్న దృశ్యం

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

మంత్రి సవిత

ప్రజాశక్తి - గోరంట్ల

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. గోరంట్ల పట్టణంలోని కెఎన్‌బి కన్వెన్షన్ హాల్ నందు గోరంట్ల మండల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలంలో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యల కోసమే అధికారులు ఉన్నారని అధికారులే సమస్య గా మారితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందాలన్నారు. సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల ప్రజల సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ,గ్రామ సచివాలయ అధికారులతో పాటు నాయకులు పచ్చ అశోక్, బాలకృష్ణ చౌదరి, సోమశేఖర్, నరేష్, ఉత్తమ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తహశీల్దార్ మారుతి ప్రసాద్, సీఐ బోయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఎమ్మెల్యే బాలకృష్ణ

ర్యాలీలో వాహనం నడుపుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభిమానం ఉందని, ప్రత్యేక నిధులను తీసుకుని రావడంతో పాటు ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొని వచ్చి హిందూపురం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దుతానని హిందూపురం శాసన సభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఆధునికరించిన ప్రెస్ క్లబ్‌ను బాలకష్ణ ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. అందువల్ల ఈ ప్రాంత అభివృద్ధికి విరివిగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాభివృద్ధి కోసం మరోసారి డిపిఆర్ ను సిద్ధం చేయించడం జరిగిందని, దాని అనుసరించి పట్టణ అభివృద్ధికి రూ. 92 కోట్లు నిధులు అవసరమని ముఖ్యమంత్రికి వివరించిన వెంటనే నిధులను మంజూరు చేశారని చెప్పారు. దీంతోపాటు హంద్రీనీవా కాలువల అభివృద్ధి కోసం రూ.120 కోట్లు అవసరమని వివరించడం జరిగిందన్నారు, తాము అధికారంలో ఉన్న సమయంలో చిలమత్తూరు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా నీటిని అందించడానికి రూ. 550 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేసి, దానికి సంబంధించి నిధులను సైతం కేటాయించడానికి సిద్ధంగా పెట్టడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో ఆ నిధులను తీసుకురాలేక పోయామన్నారు. దీనిపై సైతం డిపిఆర్ సిద్ధం చేసి విధులను తీసుకుని వచ్చి ఎత్తిపోతల పథకం ద్వారా చిలమత్తూరు మండలానికి హంద్రీనీవా నీటిని అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని హిందూపురం ప్రాంతం పారిశ్రామికంగా అభివద్ధి చెందిందని, ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలను తీసుకుని వచ్చి రాష్ట్రంలోనే హిందూపురం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ఎంచుకొని ముందుకు పోతున్నామని అన్నారు. అక్రమ మద్యం రవాణాను అడ్డుకట్ట వేయడంలో పోలీసులు తీవ్ర కృషి చేస్తున్నారని అన్నారు.

రెండు నెలల్లో జర్నలిస్టులకు ఇంటి పట్టాలు : హిందూపురం జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కలను రెండు నెలల్లో నెరవేరుస్తామని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ పేర్కొన్నారు. జర్నలిస్టులు వారి ప్రాణాలను సైతం తెగించి వార్తలను సేకరిస్తున్నారని వారికి భద్రత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇంటి పట్టాల విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందని, రెండు నెలల లోపు ఇంటి పట్టాలను అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం నుంచి రుణాలను సైతం మంజూరు జరిగే విధంగా చూస్తామన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాలకష్ణకు మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

బుల్లెట్ పై బాలయ్య...! : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుల్లెట్ నడిపి తనదైన శైలిలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మంగళవారం ప్రాంతీయ రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక గురునాథ్ సర్కిల్ నుండి ప్రారంభమైన రోడ్డు భద్రతా వారోత్సవాల ద్విచక్ర వాహనాల ర్యాలీని ప్రాంతీయ రోడ్డు రవాణా శాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో ఎమ్మెల్యే బుల్లెట్‌పై హెల్మెట్ ధరించి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు అబ్దుల్ కరీం, ఆంజినేయులు, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, ఇతర అధికారులతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా జాతీయ కమిషన్

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ జాతూ హుస్సేన్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

గిరిజనులకు అండగా షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ పనిచేస్తుందని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ జాతూ హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా, కదిరి, ముదిగుబ్బ మండలాల్లోని పలు తండాలను సందర్శించారు. అనంతరం పుట్టపర్తి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ తెగల సమగ్ర అభివృద్ధికి విద్యా కార్యక్రమాలు, జీవనోపాధి కోసం ఆర్థిక పద్ధతులు, పథకాలు, అట్రాసిటీ నివారణ చట్టం, అటవీ హక్కుల చట్టం, తండల్లో మౌలిక వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ మాట్లాడుతూ జిల్లాలో పలు తండాలలో ప్రజలు అనేక సమస్యలతో సమమతమవుతున్నారనివారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో అధికారుల కృషి ఎంతో అవసరమని తెలిపారు. రాజ్యాంగం 89వ చట్టం సవరణ ద్వారా 2003లో షెడ్యూల్డ్ తెగల కొరకు జాతీయ కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వి. రత్న, డిఆర్ఓ విజయ సారధి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్ శర్మ, ఆనంద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావ్, జిల్లాలోని వివిధ శాఖల హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి : పుట్టపర్తిలో ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని ఈ భూములను కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, కోశాధికారి సాకే వెంకటేష్ కోరారు.ఈ మేరకు వారు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాతు హుస్సేన్ కు వారు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం పెత్తందారులు భూస్వాములు తమ రాజకీయ సామాజిక ఆర్థిక పలుకుబడి ఉపయోగించి విలువైన ప్రభుత్వ భూముల రికార్డులు తారుమారు చేసి కబ్జాలకు పాల్పడుతున్నట్లు గత వారం రోజుల నుండి పత్రికల్లో కథనాలు వస్తున్నాయనీ. ఈ కథనాల వాస్తవాల పరిశీలన కూడా సంబంధిత అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రమాదేవి, ప్రభావతి, దేవి, నవ్యలేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిఆర్ రైల్వే జిఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

ఎస్‌సిఆర్ రైల్వే జిఎంకు ఎంపీ వినతి

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రాయదుర్గం, అనంతపురం, హిందూపురం పట్టణాలకు సంబంధించిన అనేక రైల్వే సమస్యలు పరిష్కరించాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈమేరకు మంగళవారం సౌత్ వెస్ట్రన్ రైల్వే జనరల్ మేనేజర్ అరవి ంద వాత్సవను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పలు రైళ్లను రాయదుర్గం రైల్వేస్టేషన్‌లో ఆపాలని, అనంతపురం-హిందూపురం రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని, ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రాయలచె రువు వద్ద నిలపాలని, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను హిందూ పురంలో నిలపాలని, రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను హిందూపు రం, అనంతపురం, పెనుగొండలో నిలిపేలా చర్యలు తీసు కోవాలని కోరారు. వీటితోపాటు కోచ్ నంబర్ డిస్‌ప్లే బోర్డు లు ఏర్పాటు చేయాలని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని, మరుగుదొడ్ల సదుపాయాలు, క్యాంటీన్లు, లైటింగ్, ఫస్ట్ ఎయిడ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే అనంతపురం, హిందూపురం స్టేషన్లలో హైడ్రాంట్ వాటర్ కోచస్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్పీ వి రత్న పేర్కొన్నారు.ప్రమాద బాధితులకు అండగా నిలవాలన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాక్త రన్ ,ర్యాలీ కార్యక్రమాన్ని పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ , డిటిఒ కరుణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి జిల్లా ఎస్పీ , అధికారులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు బ్యానర్ లు ప్లే కార్డ్స్ చేత భూమి వై.జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాల నివారణకై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలకంటే రోడ్డు ప్రమాదాలే అధికంగా సంభవిస్తున్నాయన్నారు. యువత అతివేగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఉందని అన్నారు. ద్విచక్ర వాహనంలో ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించకూడదన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పకడ్బందీగా సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి , పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ , ఎంవిఐ వరప్రసాద్, ఏఎమ్‌విఐ ఉదయ్ కుమార్ , సిఐలు ఇందిర, సతీష్, మంగళకర విద్యాసంస్థల ఏవో జయ చంద్రారెడ్డి, పోలీస్ , రవాణా శాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ తదితరులు

నిరుపయోగంగా సర్వే రాళ్లు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలో పలు గ్రామాల్లో సర్వే రాళ్లు నిరుపయోగంగా పడి ఉన్నాయి. రీ సర్వే ప్రక్రియలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే చేస్తున్న గ్రామాలకు సర్వే రాళ్లను తరలించారు. రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు, రోడ్డు కనబరిచి రాళ్లు నాటాలని దా. లక్షల విలువ చేసే సర్వే రాళ్లను పలు పంచాయతీల్లో దింపారు. కొన్ని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయింది. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మిగిలిపోయిన సర్వే రాళ్లను ఎక్కడికక్కడ వదిలేశారు. భద్రపరచాల్సిన సంబంధిత శాఖ అధికారులు వాటి గురించి పట్టించుకోవడం లేదని చెప్పవచ్చు. దీంతో చల్లపల్లి, కదిరేపల్లి గ్రామాల్లో మిగిలిపోయిన సర్వే రాళ్లను అక్రమంగా తీసుకెళ్లి ఎవరి అవసరాలకు వారు వినియోగించుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజాధనం వృథా కాకుండా సర్వే రాళ్లను సంబంధిత అధికారులు భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ చైర్మన్‌తో ఎంపీ భేటీ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

ఎన్.విక్రమన్‌కు వినతి ఇస్తున్న ఎంపీ పార్థసారధి

భారత్ ఎలక్ట్రానిక్స్ చైర్మన్, హ్యూమన్ రీసోర్స్ డైరెక్టర్ ఎన్.విక్రమన్‌తో మంగళవారం బెంగళూరులోని ప్రధాన కార్యాలయంలో ఎంపీ బికె.పార్థసారధి భేటీ అయ్యారు. వారు హిందూ పురం పార్లమెంట్ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సానుకూ లంగా స్పందించిన విక్రమన్ ఏప్రిల్ నుంచి ఆయా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అలాగే 2014లో అప్పటి సిఎం చంద్రబాబు, అప్పటి కేంద్ర, రక్షణ శాఖ మంత్రి మనోహర్‌పారికర్ ఆధ్వర్యంలో భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి శంకుస్థాపన జరిగిందని, ఆ కంపెనీలో జరుగుతున్న అభివృద్ధి, కంపెనీ విస్తరణ పనులపై చర్చించారు. ఏప్రిల్ నుంచి కంపెనీ అందుబాటులోకి రానుండగా దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చిలకం, నాయకులు

మండలంలోని రేగాటిపల్లి పంచాయతీలో నూతనంగా చేపట్టిన సిసీ రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటును మంగళవారం విద్యుత్ అధికారులతో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలకం ఛాయాదేవి, సి.వెంకటరెడ్డి, జయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడిబండ

హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని ఎస్ఐ రాజకుళ్లాయప్ప సూచించారు. ఎస్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు రోడ్డు భద్రతపై పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. అలాగే రహదారి నిబంధనలు విధిగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనం ఇవ్వకూడదన్నారు. తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతర పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యశ్వంత్‌కుమార్, అధ్యాపకులు చంద్రశేఖర్, నరేష్, సుధాకర్, శివశంకర్‌నాయక్, ప్రత్యూష, పోలీసులు మహమ్మద్‌రఫీ, పాతన్న, రామప్ప, జగన్నాథ్ నాయక్, విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కంటి వైద్య సేవలు అందిస్తున్న వైద్య నిపుణులు

మంత్రి సత్య కుమార్‌యాదవ్ సహకారంతో 22వ వార్డు నాయకులు ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో కర్నూలులోని శాంతిరాం ఐ హాస్పిటల్ వారిచే మంగళవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని ఎన్‌డిఎ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం ఆధునిక సౌకర్యాలతో ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కంటి లోపం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రసవాలు పిహెచ్‌సిలోనే జరగాలి

ప్రజాశక్తి-గాండ్లపెంట

ప్రతి ప్రసవం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే జరగాలని వైద్యాధికారి మహేశ్వర్ మారుతి తెలిపారు. స్థానిక పిహెచ్‌సిలో మంగళవారం ఎఎన్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బాలింతలు, శిశువులకు అందిస్తున్న కిట్లు, పారితోషికం, జనన ధ్రువీకరణ పత్రంతో పాటు అన్ని స్థానికంగానే పొందవచ్చన్నారు. సమావేశంలో ఎఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-కొత్తచెరువు

యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, భాస్కర్ సూచించారు. విదేశీ దాతల సహకారంతో మంగళవారం స్థానిక బాలుర, బాలికల పాఠశాలలతో పాటు బండ్లపల్లి, కోడప్పగానిపల్లె, బీడిపల్లి ప్రభుత్వం పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 300 మందికి యుటిఎఫ్ మోడల్ పత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం యుటిఎఫ్ ఏటా పదో తరగతి మోడల్ ప్రశ్నపత్రాలను రూపొందించి పంపిణీ చేస్తుందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బాబు, రవీందర్ రెడ్డి, హెచ్‌ఎంలు వాణి, నూర్జహాన్, చలపతి, వెంకటరమణ, ఉపాధ్యాయులు మాధవీలత, వలి, విశ్వేశ్వరరావు, ఖాదర్‌వలి, చంద్రశేఖర్, వెంకటరమణ, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేసిన యుటిఎఫ్ నాయకులు

తండాల్లో ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

ప్రజాశక్తి-కదిరి టౌన్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు నాయక్

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్ మంగళవారం కదిరి రూరల్ మండలంలోని యర్రదొడ్డి పంచాయతీ మీటేనాయక్‌తండా, బోడేనాయక్‌తండాల్లో పర్యటించి తండా వాసుల నుంచి పలు అంశాలపై వినతులు స్వీకరించారు. అంతకుముందు పట్టణంలో వెలసిన ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ తండాల్లో ఏవైనా సమస్యలు ఎదురవుతుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనులు అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు అందజేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని గంగమ్మ దర్శించుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో వెంకట సస్నాని శర్మ తహశీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఒ పోలప్ప ఉన్నారు.

ముదిగుబ్బ : సుమారు 300 జనాభా కలిగిన జొన్నలకొత్తపల్లి తండాకు నేటికీ సరైన రహదారి లేకపోవడం బాధాకరమనిజాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్ తెలిపారు. తండావాసుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తామని తెలిపారు. మండలంలోని జొన్నలకొత్తపల్లితండాలో నిర్వహిం చిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు హుస్సేన్‌నాయక్‌కు గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహశీల్దార్ నారాయణ స్వామి, సేవేనాయక్, తిరుపాల్‌నాయక్, అంజినాయక్, నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే

బుక్కపట్నం : గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి తెలిపారు. ఆమె ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి మండలం లోని నార్పింపల్లి తండాలో మారెమ్మ జాతరలో పాల్గొన్నారు. ముందుగా ఆలయం వద్ద నూతన బోరుతో పాటు ప్రజల విరాళాలతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. నార్పింపల్లితండా నుంచి ఎర్లంపల్లి, కొత్తకోట మీదుగా ముదిగుబ్బ జాతీయ రహదారి వరకూ నూతన రోడ్డు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారి వెంట సర్పంచి కృష్ణాబాయి, ఎంఇఒ గోపాల్‌నాయక్, సుధాకర్‌నాయక్, సామకోటి ఆదినారాయణ, ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆంజనేయప్రసాద్, బాలాజీ నాయక్, వెంకటరమణనాయక్, జమునాబాయి ఉన్నారు.

అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలమత్తూరు

బ్రహ్మేశ్వరంపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మేశ్వరంపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. దిగువపల్లి వద్ద బీటీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ దేమకేతేపల్లి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా హంద్రీనీవా కాలువను పూర్తి చేసి అన్ని చెరువులకూ నీరందిస్తామన్నారు. దిగువపల్లి తండా రోడ్డు కోసం రూ. 75 లక్షలు కేటాయించామన్నారు. టేకులోడు గురుకులం ప్రహరీ నిర్మాణం చేపట్టామన్నారు. చిలమత్తూరు మండలంలో 64 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశామన్నారు. పలు గ్రామాల్లో వీధుల్లో బీటీ, తారు రోడ్లు ఏర్పాటు వేశామన్నారు. మరిన్ని గ్రామాల్లో బీటీ రోడ్లు వేస్తామన్నారు. టేకులోడు ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. అన్ని గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, అంజనప్ప, లక్ష్మీనారాయణయాదవ్, నందీశప్ప, అశ్వర్థప్ప, కొడికొండ బాలాజీ, శ్రీదేవి, చెన్నమ్మ, మల్లికార్జున, విజయ్, నరేంద్ర, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం వినతి

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ దిగువపల్లితండా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ వాసులు ఎమ్మెల్యే బాలకృష్ణకు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా : ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-గోరంట్ల


పుల్లేరులో కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఉషశ్రీ

పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు ఉషశ్రీచరణ్ భరోసా ఇచ్చారు. మండలంలోని పులేరు గ్రామంలో మంగళవారం ఆమె సమక్షంలో పార్టీ గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. అలాగే నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉషశ్రీ మాట్లాడుతూ టిడిపి నాయకుల బెదిరింపులకు భయపడొద్దు.. అండగా నేనున్నానంటూ వారిలో ధైర్యం నింపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు, సూపర్ సిక్స్ పథకాల ను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించగా, నేడు విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారాయన్నారు. అంతకు ముందు ఆమెకు నాయకులు, కార్యకర్తలు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారా యణరెడ్డి, టౌన్ కన్వీనర్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామి రెడ్డి, నాయకులు ప్రతాప్‌సింగ్, సురేష్‌రెడ్డి, ఉప సర్పంచి శ్రీనివాసులు, నజురుల్లా, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా రీ సర్వే : ఆర్డీవో

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేష్

రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో పైలెట్ రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో మహేష్ ఆదేశించారు. మండలంలోని సుబ్బారావుపేట గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను మంగళ వారం ఆర్డీవో పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని తెలిపారు. రీ సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం అన్నారు.

నంబులకూలకుంట : మండలంలోని వెదురుదోన గ్రామంలో మంగళవారం రీ సర్వే ప్రక్రియను ప్రారంభించినట్లు తహశీల్దార్ దేవేందర్‌నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై రైతుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు. గతంలో చేసిన రీ సర్వేలో అవకతవకలు జరిగాయని ఉన్నతాధి కారుల దృష్టికి వెళ్లడంతో రీ సర్వేను పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో దీపిక, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-తలుపుల

తలుపుల 'పొలం పిలుస్తోంది'లో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

మండలంలోని పెద్దన్నవారిపల్లి, వేపమాని పేట గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి షాదాబ్ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఏవో వేరుశనగ పంటలో తెగుళ్లకు నివారణ మందులు సూచించారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఆయన వెంట విఎఎ అర్షియా, విహెచ్ఎ రాజేష్, రైతులు ఉన్నారు.

తాడిమర్రి : మండలంలోని పిన్నదరి, మరువపల్లి గ్రామాల వేరుశనగ పంట పొలాల్లో జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, శాస్త్రవేత్త రామసుబ్బయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన వేరుశనగ, మొక్క జొన్నలో తెగుళ్లు, నివారణ మందులను రైతులకు సూచించారు. ఆయన వెంట ధర్మవరం ఎడిఎ కృష్ణయ్య, ఏవో రమాదేవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగేంద్ర, నిజాముద్దీన్, రైతులు ఉన్నారు.

రొద్దం : పెనుకొండ ఎడిఎ కె.స్వయంప్రభ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్.మరువపల్లి గ్రామంలో రైతు సత్యశేఖర్ మొక్కజొన్నను పంట పరిశీలించారు. ఎరువుల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో త్వరలోనే కందులు కొనుగోలు చేస్తారని తెలిపారు. ఆమె వెంట ఏవో నివేదిత, ఎఇఒ హంసవేణి, ఆర్ఎస్‌కె సిబ్బంది కవిత, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, నాయకులు బికె.సోమశేఖర్, రాజారెడ్డి, సత్యశేఖర్, మారుతిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు, హనుమంతు, క్రిష్టప్ప, ఎల్.వెంకట్‌రాముడు, రైతులు ఉన్నారు.

లేపాక్షి : మండలంలోని మద్దిపి, మైదుగోళం గ్రామాల్లో వ్యవసాయ అధికారులు రాగి, తదితర పంటలను పరిశీలించి ఎరువుల యాజమాన్యం, తెగుళ్లు, నివారణ మందుల గురించి రైతులకు వివచించారు. ఉద్యాన అధికారి మహేష్ మామిడి తోటల పెంపకం, యాజమాన్య పద్ధతులు, పథకాల గురించి రైతులకు వివరించారు. పట్టు పరిశ్రమ శాఖ అధికారి సహదేవులు ఆ శాఖలో అమలవుతున్న పథకాలను వివరించారు.

పరిగి : మండలంలోని కొడిగెనహళ్లి, కాలువపల్లి గ్రామాల్లో ఏవో విజయభారతి వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎఇఒ రైతు సేవా కేంద్రం సిబ్బంది, విఆర్ఒ కృష్ణమూర్తి, ఉన్నారు.

మామిడి రైతులకు అవగాహన

ప్రజాశక్తి-బుక్కపట్నం

మామిడి తోట సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై మంగళవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో కొత్తకోట, గూనిపల్లి, సిద్ధరాంపురం గ్రామాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా మామిడి తోటల్లో 50 నుంచి 60 శాతం వరకూ మాత్రమే పూత వచ్చిందని తెలిపారు. పూత త్వరగా వచ్చేందుకు మందులను సూచించారు. యాజమాన్య చర్యలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, పంట సంరక్షణ, దిగుబడి, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీష్‌బాబు, టిడిపి మండల కన్వీనర్ మలిరెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు అభినయ్, ఆశాజ్యోతి, అన్నపూర్ణ, సుధాకర్, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

రేపు కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-బత్తలపల్లి

స్థానిక ఆర్‌డిటి క్రీడా మైదానంలో ఈ నెల 23వ తేదీ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మహిళ, పురుషుల సీనియర్స్ కబడ్డీ జట్లను ఎంపిక చేస్తారని కబడ్డీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.రామ్‌తేజ్‌గౌడ్, ఉపాధ్యక్షులు సంపత్‌కుమార్ ఆచారి, కార్యదర్శి రాగిరి రామయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకూ విశాఖపట్నంలో 71వ రాష్ట్రస్థాయి మహిళ, పురుషుల కబడ్డీ పోటీలు జరుగుతాయని, అందులో పాల్గొనే జిల్లా జట్టుకు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనవచ్చునన్నారు. పురుషులు బరువు 85, మహిళలు 75 కిలోల లోపు ఉండాలన్నారు. ఒరిజినల్ పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, ఓటరు ఐడీ వెంట తీసుకురావాలన్నారు.

సిఎం చొరవతోనే విశాఖ ఉక్కుకు నిధులు

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

విశాఖ ఉక్కు పరిశ్రమను 2002లో ఆర్థిక నష్టాల్లో నుంచి కాపాడింది.. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది సిఎం చంద్రబాబే నని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ క్యాంపు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ కాకుండా ఆపడంపై హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కేవలం ఒక పరిశ్రమ కాదని ఆంధ్రుల సెంటిమెంట్ అన్నారు. అలాంటి పరిశ్రమను ప్రయివేటీకరణ చేస్తుందని గత వైసిపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందన్నారు. నేడు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు పెద్దఎత్తున వస్తున్నాయని తెలిపారు.

పరిటాల రవీంద్ర వర్ధంతికి విస్తృత ఏర్పాట్లు

వెంకటాపురంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి ఏర్పాట్లు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఆ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, ఎల్.నారాయణచౌదరి, టిడిపి నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి.

పరిటాల శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరిక

ధర్మవరం టౌన్ : పట్టణంలోని లోనికోట ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు అమీర్‌తో పాటు 50 కుటుంబాలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ముందుగా పరిటాల శ్రీరామ్‌కు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఇక్కడి మహిళల కోసం ప్రత్యేకంగా స్టిచ్చింగ్ యూనిట్స్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పట్టణవాసులు పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పట్టణంలో సొంత ఖర్చులతో వంద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు.

రైతు సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

కూటమి ప్రభుత్వం రైతులు, ప్రజల పక్షాన నిలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా పని చేస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు తెలిపారు. ఎమ్మెల్యే మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి నియోజక వర్గ వ్యాప్తంగా రైతులకు వంద ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రతి అవసరాన్ని తీర్చేందుకు పని చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతంగా చేయడంతో పాటు, రైతుల ఖాతాలో 48 గంటల్లోపు నగదు జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస మూర్తి, విఎం.పాండురంగప్ప, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప, కుమారస్వామి, గణేష్, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి 16 మంది లబ్ధిదారులకు రూ. 19 లక్షల సిఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యం, జీవితాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

2న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కంటి వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2వ తేదీ నిర్వహిస్తున్న ఉచిత ఐఎల్ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంప్ ఛైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో కంటి వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ సంస్థ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం వారి కుమారుడు కాచర్ల నాగరాజు, కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్వో రాధాకృష్ణ, సహ కారదర్శి గొర్రె రమేష్‌బాబు, డాక్టర్ బిబి.సుబ్బారావు, వైకె.శ్రీనివాసులు, చాంద్‌బాషా, బండి నాగేంద్ర, ఖలీల్, సత్రశాల మల్లికార్జున, సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని రావులచెరువు పంచాయతీలో మంగళవారం ఆర్థోపెడిక్ డాక్టర్ శివకృష్ణ, జనరల్ సర్జన్ సుమలత ఆధర్యంలో పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు, సదరం సర్టిఫికెట్‌లను పున:పరిశీలించారు. తనిఖీలో దర్శినమల డాక్టర్ పుష్పలత, సూపర్‌వైజర్ రాజ శేఖర్, పంచాయతీ సెక్రటరీ యల్లప్ప, వెల్ఫేర్ అధికారి శ్రీధర్, వెలుగు సీసీ కృష్టప్ప, ఎంఎల్‌హెచ్‌పి పరిమళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అనంతపురం మెడికల్ కళాశాల ప్రొఫెసర్ కెవి.నరసింహారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.చైతన్య ఆధ్వర్యంలో ఈఓఆర్‌డి క్రిష్టప్ప, పిహెచ్‌సి వైద్యాధికారి గంగిరెడ్డి మండల కేంద్రమైన బత్తల పల్లితో పాటు పోట్లమర్రి, అప్రాచెరువు, సంజీవపురం, ఈదులముష్టూరు పంచాయతీల్లో వికలాంగుల సర్టిఫికెట్లను పరిశీలించారు. బుధవారం డి.చెర్లోపల్లి, నల్లబోయినపల్లి, దంపెట్ల, మాల్యవంతం, తంబాపురం, సంగాల, ఓబుళాపురం, గరికలపల్లి పంచాయతీలో పింఛన్ల పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఒ నరసింహ నాయుడు తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు నారాయణస్వామి, నరేంద్ర, పవన్‌కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

ముదిగుబ్బ : మండల వ్యాప్తంగా బెడ్ రీడన్ పింఛనుదారులు 45 మంది ఉండగా మంగళవారం అధికారులు 26 మంది ఇళ్ల వద్దకు వెళ్లి సర్టిఫికెట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ దివాకర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాఘవేంద్రరాజు, జనరల్ ఫిజిషియన్ ఇమ్రాన్ ఖాద్రి బాషా, పిహెచ్‌సి డాక్టర్.రాజేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, ఎపిఎం హేమలత, లైసెన్స్ ఆఫీసర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు

పశువులకు వైద్యసేవలు

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

శిబిరంలో పశువులకు టీకా వేస్తున్న వైద్యులు

మండలంలోని అల్లాపల్లి గ్రామ పంచాయతీ గౌరపురం గ్రామంలో మంగళవారం పశు వైద్యాధి కారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆవులు, గేదెలు, ఎద్దులకు వ్యాధి నిరోధిక టీకా, దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశామన్నారు. శిబిరంలో పశు వైద్య సిబ్బంది జెవిఒ భాస్కర్, ఎహెచ్‌ఎలు కల్యాణి, నరహరికుమార్, సాయికుమార్, అశ్విన్ కుమార్, టిడిపి రమణారెడ్డి, లక్ష్మినరసప్ప, పోస్ట్ ఆంజనేయులు, బోయపల్లి శివారెడ్డి, అంజ నప్ప, బోరు రమణ పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని పెద్దగువ్వల పల్లి, చిన్నమంతూరు గ్రామాల్లో పశువైద్యాధికారులు శిబిరాలు నిర్వహించి పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు వేశారు. పాడి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర, టిడిపి నాయకులు చిన్నప్పయ్య, వైద్య సిబ్బంది మురళి పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఖరీఫ్ సీజన్‌లో వర్షాధార పంటగా సాగుచేసిన కంది పంటలో దిగుబడి అంచనా కోసం మంగళవారం పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ తెలిపారు. మండలంలోని అప్రాచెరువు గ్రామంలో మహిళా రైతు నాగలక్ష్మి కంది పొలంలో ఎఎస్ఒ ఆధ్వర్యంలో ఎంపిఇఒలు ఆదిలక్ష్మి, సోమశేఖర్ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ జగదీష్, విఆర్‌ఎ నాగార్జున, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్స్ మంజునాథ్, రైతులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై సర్వే

ప్రజాశక్తి-తాడిమర్రి

స్థానిక పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ధర్మవరం డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సెల్వియా సల్మాన్ కుష్టి వ్యాధి సర్వే చేపట్టారు. ఆమె ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై వివరాలు తెలుసుకున్నారు. ఆమెతో పాటు డాక్టర్ గోవర్ధన్ నాయుడు, వైద్య సిబ్బంది లక్ష్మిదేవి, నారాయణమ్మ, రాంకుమార్, కోమల, ఆశా కార్యకర్త ధనమ్మ, తదితరులు ఉన్నారు.

కడుపు నొప్పి తాళలేక వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని మావటూరులో కడుపు నొప్పి తాళలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. మావటూరు గ్రామానికి చెందిన గోవిందప్ప(60) తాగుడకు బానిస అయ్యాడు. ఈ క్రమంలో మూడు రోజులుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడేవాడు. ఆ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. అతడికి భార్య, కొడుకు, కుమార్తెలు ఉన్నారు. భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

మండలంలోని గోనిపేట గ్రామంలో పుష్పలత అదృశ్యమైనట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శ్రీనివాసులు, నాగమణి దంపతుల కుమార్తె పుష్పలత హిందూపురంలోని ఎల్ఆర్‌జి స్కూల్‌లో చదువుతోంది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన పుష్పలత తిరిగి ఈ నెల 18వ తేదీ హిందూపురం వెళ్లింది. అప్పటి నుంచి ఆమె కనపడకుండా పోయిందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.